## గోనువారిపల్లి భూమిని గ్రామస్తులకే కేటాయించాలని వినతి



**సీతారామపురం నవంబర్ 10 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి రెవిన్యూపరిధిలోని గోను వారిపల్లి గ్రామ సమీపాన వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 144, 146147లోని ప్రభుత్వ భూమిని గోనువారిపల్లి గ్రామస్తులకే కేటాయించాలని పబ్బులేటిపల్లి సర్పంచ్ ఎం.ఆదెయ్య ఆద్వర్యంలో గోనువారిపల్లి గ్రామస్తులు తహసిల్దారు షేక్.ఫజిహాకు వినతి పత్రాన్ని అందజేశారు.గోనువారిపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు ప్రభుత్వ భూమిలో పశువులను మేపుతు ఇతరత్రా సాగు చేసుకుంటున్నామని అయితే ఆభూమిని ప్రభుత్వం మాజీ సైనికులకు ఇచ్చారని తెలిసి తాము సాగు చేసుకుంటున్న భూమిని తమకే కేటాయించి సైనికులు మరో చోట భూమిని ఇవ్వాలని కోరామన్నారు.ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## శ్రీకామాక్షి దేవి సమేత కైలాస నాగేశ్వరస్వామి దేవస్థానంలో అన్నదానం



**ఇందుకూరుపేట, నవంబర్ 10, ప్రభాత వార్త :** ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలోని శ్రీ కామాక్షి దేవి సమేత కైలాస నాగేశ్వరస్వామి దేవస్థానం నందు కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులు ఉభయకర్తగా షేక్ రషీద్, వారి కుమారుడు షేక్ షబ్బీర్ అన్నదానం నెరవేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ గుండాల కృష్ణారెడ్డి, రషీద్, షబ్బీర్, ఉడతా సురేష్, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నగర అభివృద్దే లక్ష్యంగా దూసుకుపోతున్న మంత్రి నారాయణ

**– డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్**



**నెల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త– వైద్యం :** మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని 4వ డివిజన్ దీన్ దయాల్ నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నగర ప్రెసిడెంట్, 4వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి మామిడాల మధు, 4వ డివిజన్ ప్రెసిడెంట్ ఆదినారాయణరెడ్డి.ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని 4వ డివిజన్, దీన దయాళ్ నగర్, 152వ బూత్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నగర తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్, 4వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి మామిడాల మధు, డివిజన్ ప్రెసిడెంట్ ఆదినారాయణరెడ్డి, సెక్రటరీ మాల్యాద్రి, బూత్ కన్వీనర్ శివయ్య స్థానిక మహిళా నాయకురాలు మంజుల, లక్ష్మీతో కలిసి సీసీ డ్రైనేజీ రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నగర నియోజకవర్గ పరిధిలో మంత్రి అమరావతి రాజధానిలో బిజీగా ఉన్నప్పటికీ తనని అత్యధిక మెజార్టీతో గెలిపించిన నెల్లూరు నగర ప్రజలకు అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఆలోచనతో నెల్లూరు నగరాన్ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని ఒక ఆలోచనతో రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నా కూడా శక్తివంచన లేకుండా తన యొక్క విస్తృత పరిచయాలతో అటు అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచే కాకుండా అదే విధంగా ఇతర పెద్ద పెద్ద కంపెనీలతో మాట్లాడి సీఎస్ఆర్‌ఫండ్స్ నుండి అలాగే తన సొంత నిధులతో కూడా అనేక ప్రాంతాల్లో పర్యటించి నెల్లూరు నగరాన్ని మంత్రి నారాయణ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నానన్నారు. దీన దయాల్ నగర ప్రాంతం పూర్తిగా గిరిజనులు నివసించే ప్రాంతంలో కూడా మంత్రి నారాయణ సంకల్పంతో ఈ ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వచ్చాయన్నారు. వచ్చే సంవత్సరం జూన్ 12వ తేదీ నాటికి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయ్యే సరికే నెల్లూరు నగర నియోజకవర్గంలో ఏ వీధి చూసిన సిమెంట్ రోడ్డు, ఎక్కడ డ్రైనేజీ ఉండాలా అదే విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ సప్లై పూర్తవ్వాలా, ప్రతి దగ్గర సీసీ కెమెరాలు ఉండాలి అనే ఉద్దేశంతో అన్ని రకాలుగా నెల్లూరు నగరం రోల్ మోడల్‌గా ఉండాలని ఒక టైం లైన్ పెట్టుకుని పెట్టుకొని మంత్రి నారాయణ ఉన్నానన్నారు. నెల్లూరు నగర ప్రజల పక్షాన మంత్రి నారాయణకి అన్ని విధాల ఆశీస్సులు అందించాలని ఆ భగవంతున్నీ ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా నగర తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్, 4వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి మామిడాల మధు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చూస్తుంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎక్కడ లేనటువంటి అభివృద్ధి ఒక్క నెల్లూరు నగరంలో జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో 11 వేల కోట్లు అప్పు చేసినప్పటికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే డబ్బులు లేవు అని అనకుండా అదే విధంగా రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి ఆగకుండా, అలాగే పేదవారికి పెన్షన్స్ ఆగకుండా చేసే ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మంత్రి నారాయణకి ఒకటే ఆలోచన అది అభివృద్ధి వైపే అని అన్నారు. ప్రజలు మంత్రి నారాయణకి ఏదైనా అడిగితే అది నలుగురికి పనికొచ్చే పని అయితే ఖచ్చితంగా అది నారాయణ చేసి పెట్టడతానన్నారు. నెల్లూరు నగరంలోనే కాకుండా అమరావతిలో కూడా మంత్రి నారాయణకి బాధ్యతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చారంటే మంత్రి నారాయణ ఎంత సమర్ధవంతమైన నాయకుడో అని అన్నారు. మంత్రి నారాయణ సంకల్పంతో మన నెల్లూరు నగరంలో రాష్ట్రంలో అన్ని నగరాల కంటే కూడా 10 శాతం ఎక్కువ నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేయడానికి సంకల్పించుకొని ఉన్నానన్నారు. మంత్రి నారాయణ మాకు ఒకటే మాట చెప్పారు. ప్రతి ఒక్క అధికారి కూడా ప్రతి ఒక్క డివిజన్‌లలో ఆ సంబంధిత డివిజన్ క్లస్టర్లకు, డివిజన్ ఇన్‌చార్జిలకు, బూత్ కన్వీనర్లకు, ప్రెసిడెంట్‌లకు ఎవరైతే ఉన్నారోవారు చెప్పినట్లు అధికారులు డివిజన్‌లలో అభివృద్ది చేయాలని మంత్రి నారాయణ మాకు చెప్పారన్నారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు అధికారులు కూడా మాకు సహకరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు తెలుగుదేశం పార్టీ నగర ప్రెసిడెంట్, 4వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి మామిడాల మధు, 4వ డివిజన్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సెక్రటరీ మాల్యాద్రి, బూత్ కన్వీనర్ శివయ్య, మహిళా క్లస్టర్ మంజుల లక్ష్మీ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ సన్నిధిలో మొక్కలు నాటే కార్యక్రమం



**బిట్రగుంట నవంబర్ 10 ప్రభాతవార్త:** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలోని పోలేరమ్మ గుడివద్ద సోమవారం గ్రామ టీడీపీ క్లస్టర్ ఇంచార్జి నేత ఇందూరామమోహనరెడ్డి తన స్వంత నిధులతో సుమారు 20 మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, ప్రాథమిక ఆఆరోగ్యకేంద్ర వైద్యాధికారి రామకృష్ణ, గ్రామ టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామమోహనరెడ్డి ఇటీవల కాలంలో ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు చేపట్టదాన్ని వారు అభినందించారు. తన సంపాదనలో తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం సేవచేయడం గొప్ప సంస్కారం అనికొనియాడారు. ఈ కార్యక్రమం లో అల్ ఇండియా హ్యూమానరైట్స్ జిల్లా కార్యదర్శి బత్తుల రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## జనతా వారధి కార్యక్రమం



**దగదర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త :** దగదర్తి మండలం కావలి నియోజకవర్గం కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో ఈ జనతా వారధి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించి, వాటిని ఎమ్మార్వోకి సమర్పించడం జరిగింది. అలాగే స్థానిక బీజేపీ నాయకులు సమర్పి ంచిన కరెంటు మీటర్ సమస్యపై అర్జీను సంబంధిత ఏఈ కాజాకి అందజేసి, సమస్య పరిష్కారం చేయాల్సిందిగా అభ్యర్ధించాం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ జనతా వారధి ఇన్‌చార్జి బెల్లం కొండ మాల్యాద్రి, జిల్లా కోశాధికారి సీవీసీ సత్యం, మండల అధ్యక్షుడు కామా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అలాగే స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీఎస్టీ పై జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ




**విడవలూరు, నవంబర్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రం మన్మధరావుపేట గ్రామంలో ప్రముఖ అర్థశాస్త్ర నిపుణులచే జీఎస్టీ పై జూనియర్ కళాశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బి.డి దీనదయల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ అర్థశాస్త్ర నిపుణులు పాఠ్య గ్రంథ రచయిత డాక్టర్ చింతలపూడి సురేష్ మాట్లాడుతూ జీఎస్టీ పై గ్రామస్తులకు అత్యంత చరణమైన భాషలో వివరించి తెలిపారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించి, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కనిపించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగే పరిశుభ్రత కార్యక్రమం ఐదవ రోజు విజయవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.ఓ.ఐ.సునీల్ కుమార్, అధ్యాపకులు మునిరాజా, బంగారు వెంకట్, కోటేశ్వరరావు, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, చరణ్ గౌడ్, శివ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా వేదికలో ఇళ్ల స్థలాల కొరకు అర్జీలు :తహశీల్దార్



**కొడవలూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండల ప్రజలు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కు చేరుకుని జరిగిన ప్రజా ఫిర్యాదులు పరిష్కార కార్యక్రమంలో పాల్గొని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డికి అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన అర్జీలు కొడవలూరు పంచాయతీ పరిదిలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అర్జీలను ఆన్లైన్లో నమోదు పరిచి ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయినట్లయితే ఇళ్ల స్థలాలు కేటాయింపుకు భూమిని గుర్తించి జిల్లా అధికారుల సూచనల మేరకు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, మండల విద్యాశాఖ అధికారిని వసంతకుమారి, ఈ ఓ పి ఆర్ డి మహేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే



**కోవూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో సోమవారం కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన వచ్చిన అర్జీదారులను స్వాంతన పరిచి కుర్చీలో కూర్చోబెట్టి వారి అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి దగ్గర వచ్చిన అర్జీలను నిశిత పరిశీలన చేపట్టి వాటిని సకాలంలో పరిష్కరించేలా పోలీసులు తగు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## వారసత్వంగా వచ్చిన భూమి పత్రాలు మార్చారు..న్యాయం చేయండి

**రాపూరు,నవంబరు10ప్రభాతవార్త :** మా పెదనాన్నా ద్వారా వారసత్వంగా తనకు వచ్చిన ఎకరం భూమిని వేరొకరు పత్రాలు మార్చి అక్రమించుకున్నారని తనకు న్యాయం చేయాలని సిద్దవరం గ్రామానికి చెందిన కొండాపురం రాజేశ్వరి రాపూరు తహశిల్దార్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు ఆమె ప్రజావిజ్ఞప్తుల దినంలో ఎపి యంఆర్‌పిఎస్ రాష్ట కార్యదర్శి కొండాపురం వెంకటేశ్వర్లు, యంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు కదిరి వెంకటేశ్వర్లుతో కలసి తహశిల్దార్ లక్ష్మీనరసింహంను కలిసారు. మండలంలోని సిద్దవరం గ్రామంలో తనకు తన పెదనాన్నా నుండి వారసత్వంగా వచ్చిన ఎకరం భూమిని ఆదే గ్రామానికి మరొకరు వారి పేర్లు మీద పత్రాలను మార్చుకోని, వాళ్లకు వున్న భూమిని అమ్ముకోని తన భూమిని దుక్కి దున్ని నారు పోస్తూ తాము అడిగితే తమపై దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. ఈ విషయాన్ని విచారించి తనకు న్యాయం చేయాలని కోరారు. అలాగే గ్రామానికి చెందిన మరోకరు కూడా తమ పోలం అక్రమన చేసుకోని తమను ఇబ్బంది పెడుతున్నారని ఈ విషయమై అధికారులు విచారణ నిర్వహించి తనకు న్యాయం చేయాలని ఆ వినతి పత్రంలో సమర్పించారు.

## కార్తీకమాసంలో శివకేశవులకు ఎంతో ప్రాధాన్యత



**కలువాయి నవంబర్ 10 ప్రభాతవార్త :** కార్తీక మాసంలో శివకేశవులను ఆరాధించడం, పూజించడం వలన ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని వేదపండితులు హరి స్వామి తెలిపారు. ఆరుద్రనక్షత్ర పరమేశ్వరుని జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్దానిక శ్రీరాజ రాజేశ్వరీ సమేత శ్రీ నీలకంఠేశ్వరస్వామి దేవస్దానం నందు ఆలయ అర్చక నిర్వాహకులు నరసింహరావు శర్మ, సహకారంతో కలువాయి శివభక్త మండలి సభ్యుల ఆద్వర్యంలో సామూహిక శివ కుటుంబార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా తొలుత స్వామివారికి అభిషేకం,మహాగణపతి సామూహిక పూజ,స్వామి వారికి అనేక పవిత్ర దళాలతో రుద్రాభిషేకం విభూది,చందన,మారేడు దళాలతో పుష్పాలతో విశేష పూజలు, అదే విధంగా శ్రీరాజరాజేశ్వరీ అమ్మవారికి ధన నాణ్యములతో ,సుగంద పరిమళ ద్రవ్యాలతో సామూహిక పూజా కార్యక్రము సుబ్రమణ్యేశ్వర స్వామికి సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వంచారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకలను పార్వతీ పరమేశ్వరుల కుటంబాన్ని ఆవాహనం చేసి కుటుంబార్చన ఆచారించి కార్యక్రమం యొక్క విశిష్టతను భక్తులకు పండితులు తెలియజేశారు.అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు వందలాదిమందికి అన్న ప్రసాదాలు వితరణ చేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు శివ భక్త మండలి ఆద్వర్యంలో పూజా సామాగ్రిని ఉచితంగా అందజేశారు.సామూహిక కార్యక్రమానికి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు మోదు వెంకటరమణ, తయారు చేసి ఇచ్చిన శివలింగాలు ప్రత్యే క ఆకర్షణగా నిలిచాయి.

## ఎస్.టి.యు జిల్లా అధ్యక్ష,రాష్ట్ర కౌన్సిలర్ల ఎన్నిక



**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపా ధ్యాయ సంఘం (ఎస్.టీ.యు) నెల్లూరు జిల్లా రెండవ కార్యవర్గ సమావేశం కావలి పట్టణంలో స్థానిక ఎస్.టి.యు డివిజన్ ఆఫీసు నందు జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహం అధ్యక్షతన జరిగింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఎస్.టి. యు నెల్లూరు జిల్లా అధ్యక్షులు వై.అశోక్ బాబు మృతి చెందిన సందర్భంగా ఆయన స్థానంలో లింగసముద్రం మండలం అన్నిబోయినపల్లి పాఠశాలలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న శాతల వెంకటేశ్వర్లు ని జిల్లా అధ్యక్షులుగా జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆయనతో పాటు రాష్ట్ర కౌన్సిలర్లు గా ఏ.రాజు,కే.రాజ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడారు కామ్రేడ్ అశోక్ బాబు ఆశయాలను కొనసాగిస్తామని జిల్లాలో రాష్ట్ర ఉపాధ్య సంఘాన్ని బలోపేతం చేస్తామని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు అవిరళంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ,రాష్ట కార్యదర్శి కృష్ణయ్య,ఎస్.టి.యు సీనియర్ నాయకులు ఏం.సుదర్శన్ జిల్లా ఆర్థిక కార్యదర్శి సుమన్ ,కందుకూరి జోన్ కన్వీనర్ గద్దగుంట వెంకటేశ్వర్లు,ఎస్.టి.యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సిహెచ్ ఆదినారాయణ ,మేకల మోహన్ రావు, ఉమ్మడిపోలు శ్రీనివాసులు వేల్పులరమేష్,కె.వెంకటేశ్వర్లు,మాల్యాద్రి రామారావు,సునీల్,హరిబాబు, మోజస్ ప్రదీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎ.రాజు,కె.రాజ్ కుమార్ లను జిల్లా నాయకులు అభినందించడం జరిగింది.

## ఘానాలో వైభవంగా జరిగిన కాకాణి పుట్టినరోజు వేడుకలు



**తోటపల్లి గూడూరు నవంబర్ 10 ప్రభాతవార్త:** ఆఫ్రికా దేశమైన ఘానాలో వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఎన్నారై గూడూరు విష్ణు మోహన్ రెడ్డి స్నేహితులు తమ్మిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో స్థానిక ఆఫ్రికన్లు కూడా పాల్గొని, కాకాణికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం అనంతరం. తమ్మిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,మా ప్రియతమ నాయకులు కాకాణి పుట్టినరోజు వేడుకలు విదేశాల్లో జరుపుకోవడం ఎంతో గర్వకారణం. ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన నాయకుడిగా ఆయన మరెన్నో శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం," అని తెలిపారు.ఈ వేడుకలో ఘానా ఎన్నారై సంఘ ప్రతినిధులు, వైయస్సార్సీపి అభిమానులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రేపు ప్రజా ఉద్యమం ర్యాలీ కాటంరెడ్డి నవీన్ రెడ్డి



**విడవలూరు, నవంబర్ 10 ప్రభాతవార్త:** రేపు కోవూరు బజార్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ సంఖ్యలో వై.ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి, రాష్ట్ర పి ఏ సి సభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం ర్యాలీ, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మండల అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి పేర్కొన్నారు. విడవలూరు మండలం నుండి వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మాతృ, శిశుమరణాలు నివారించాలి




**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** మాతృ,శిశు మరణాలు నివారించి తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎం. మహేష్ తెలియజేశారు డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షి తమాతృత్వ పథకము క్రింద గర్భవతులకు, బాలింతలకు వైద్య శిబిరం సోమవారం నిర్వహించడం జరిగింది.ఆరోగ్య కేంద్రం వైద్యులు యం.మహేష్ గర్భవతులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు.రక్త హీనత లేకుండా చూచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భవతులు డాక్టర్ల సలహాలు పాటించాలని తెలియజేశారు.తల్లి,బిడ్డ ఆరోగ్య సంరక్షిణే ప్రధానమంత్రి సురక్షి తమాతృత్వ పథకం ఉద్దేశ్యం అన్నారు.డాక్టర్ రామ్ సెంటర్ వారు ఐరన్ పొలిక్ సిరప్ లు, కాల్సియం, విటమిన్స్ డ్రాప్స్ పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యునిటి ఆర్గనైజర్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రమణయ్య, ఎ.యన్.యం లు, ఆషావర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## యానాదుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో కలెక్టర్‌కి వినతి



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 10, ప్రభాతవార్త :** యానాదుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో నెల్లూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతపత్రం అందజేశారు. మనుబోలు మండలం పిడూరు ,సీతారా మపురంలో కాలనీ లక్ష్మీనరసిం హపురం కాలనీలకు చెందిన 73 మంది యానాదులకు చెందిన భూములను మండలంలో పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఏర్పాటు నిమిత్తం తీసుకున్నారని నేటికి వారికి పరిహారం ఇవ్వలేదని ప్రత్యామ్నయంగా భూములు కూడా ఇవ్వలేదని ఈ సమస్యను జిల్లా కలెక్టర్‌కి సోమవారం గ్రీవెన్స్‌డేలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా చైర్మన్ రాపూరు కృష్ణయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరివీధి సతీష్, చంద్ర,యల్లంపల్లి రమేష్, చెంబేటి ఉష, కోవూరు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం



**ఇందుకూరుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రవాస యోజన కార్యక్రమం జనతావారధి కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఇందుకూరుపేట అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి మండల బీజేపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇందుకూరుపేట ఇన్‌చార్జి ఆలూరు నాగవేణి పాల్గొన్నారు. ఇంటి ఇంటికి స్వదేశీ ప్రతి ఇంటికి స్వదేశీ కార్యక్రమం యొక్క కరపత్రం పంచి స్టికర్లను అంటిచడం జరిగింది. జనతావారధిలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి మాట్లాడూత మైపాడు బీచ్‌లో ఇటీవల జరిగిన మూడు మరణాలు గురించి పదే పదే అధికారులను హెచ్చరించిన అధికారుల నిర్లక్ష్యం ఏదైనా జరిగినప్పుడు మాత్రమే అధికారులు హంగామా చేయడం మిగతా టైంలలో బీచ్ గురించి పాటించుకోవడం కారణంగా వచ్చిన పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. కావున కలెక్టర్ దయవుంచి ఈ విషయంని దృష్టిలో ఉంచుకుని మైపాడు బీచ్‌కు పటిష్ట బందోబస్తు ఎప్పుడు ఉండే విధంగా చూడాలని శ్రీనివాసులురెడ్డి వాట్సప్, పోస్టు ద్వారా ఈ వినతిపత్రంను పంపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నెల్లూరు శ్రీనివాసులురెడ్డి, అవినాష్‌రెడ్డి, సీహెచ్ గాంధీ, రామలింగయ్య స్వామి, మెట్టా రమేష్‌రెడ్డి, అనిల్, వికాస్, లలితమ్మ, తువ్వర రాంబాబు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వలేటివారిపాలెంలో కుక్కల బెడద



**వలేటివారిపాలెం నవంబరు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వలేటివారిపాలెంలో కుక్కల బెడద ఎక్కువైంది. గాందినగర్,చిన్నపాలెం, మంగలపాలెం ఎస్సీ,బీసీ కాలనీల్లో నిత్యం కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో గత కొంతకాలంగా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.ఈ నేపద్యంలో సోమవారం గాందినగర్‌లో రోడ్డుపక్కన నిల్చొని ఉన్న రాహేలమ్మ అనే మహిళను కుక్క కరిచింది.దీంతో ఆమె లబోదిబో మంటూ వైద్యచికిత్స నిమిత్తం వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు చేరింది. అక్కడ డాక్టర్లు లేకపోవడంతో సిబ్బందిని ఆశ్రయించింది. అక్కడ డ్యూటీలో ఉన్న అన్నపూర్ణ అనే నర్స్ వైద్యసేవలు అందించింది.దీంతో బాదితురాలుకు కొంతమేర ఊరటకల్గింది.

## గిరిజనులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**తోటపల్లి గూడూరు,నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలోని రవీంద్రపురం గిరిజన కాలనీలో సోమవారం వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు. కావలిరెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మొత్తం 50 మంది గిరిజన కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, నూనె మరియు అవసరమైన వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా యువ నేతలు దుర్గా. శేషు మాట్లాడుతూ.రోడ్డు మార్గంలో నివసిస్తున్న గిరిజనులను రవీంద్రపురం కాలనీకి తరలించడంలో మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డి కృషి అమూల్యమని తెలిపారు. గిరిజన కుటుంబాలకు శాశ్వత గృహ నిర్మాణం అవసరమని, ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. తరువాత కేక్ కట్ చేసి "జై కాకాణి నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పామంజి దుర్గ శేషు, కంజి శ్రీరాములు, సురేష్, వావిలి కిష్టయ్య, పి. వెంకటరమణయ్య, పి. శివ, నరేష్, హరి ప్రసాద్ తదితరులు, గిరిజన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ సన్నిధిలో మొక్కలు నాటే కార్యక్రమం



**బిట్రగుంట నవంబర్ 10 ప్రభాతవార్త:** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలోని పోలేరమ్మ గుడివద్ద సోమవారం గ్రామ టీడీపీ క్లస్టర్ ఇంచార్జి నేత ఇందూరామమోహనరెడ్డి తన స్వంత నిధులతో సుమారు 20 మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, ప్రాథమిక ఆఆరోగ్యకేంద్ర వైద్యాధికారి రామకృష్ణ, గ్రామ టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామమోహనరెడ్డి ఇటీవల కాలంలో ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు చేపట్టదాన్ని వారు అభినందించారు. తన సంపాదనలో తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం సేవచేయడం గొప్ప సంస్కారం అనికొనియాడారు. ఈ కార్యక్రమం లో అల్ ఇండియా హ్యూమానరైట్స్ జిల్లా కార్యదర్శి బత్తుల రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్ మా యానాదుల సమస్యలు పరిష్కరించండి

**- యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం**



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 10, ప్రభాతవార్త :** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్య పరిష్కార వేదికలో జిల్లాలోని పలు ప్రాంతాలకు సంబంధించిన యానాదుల సమస్యలపై జిల్లా కలెక్టర్ శుక్లా కు,యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య మాట్లాడుతూ రాపూరు మండలం పెంచలకోనలోని ప్రముఖ పుణ్య క్షేత్రం పెంచలకోనలో యానాదుల ఆరాధ్య దైవం పెంచల నరసింహా స్వామి, చెంచులక్ష్మి ఆలయ ప్రాంగణంలో యానాదుల కోసం సత్రం నిర్మాణం నిమిత్తం ఎకరా స్థలం కేటాయించాలని కోరడం జరిగిందని అలాగే మనుబోలు మండలం పిడూరు సీతారామపురం కాలనీ, లక్ష్మీనరసింహాపురం కాలనీలకు చెందిన 73 మంది యానాదులకు చెందిన భూములను పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఏర్పాటు నిమిత్తం తీసుకున్నారని కానీ నేటికీ పరిహారం ఇవ్వలేదని. ప్రత్యామ్నాయంగా భూములు కూడా ఇవ్వలేదని పొదలకూరు మండలం లింగంపల్లికి చెందిన వేణుకు సంబందించిన భూమి సమస్య పై కలెక్టర్‌ని కలవడం జరిగిందని పెంచలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా చైర్మన్ రాపూరు కృష్ణయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరివీధి సతీష్ చంద్ర, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, జిల్లా ఉపాధ్యక్షులు కోవూరు కృష్ణ య్య, బిట్రా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ముత్తుకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైసిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం క్యాంపు కార్యాల యం నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లా డుతూ 504 మంది రక్తదానాన్ని చేసారన్నారు. యువత పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా అభినందనీయమన్నారు. నోవా బ్లడ్ బ్యాంక్ నిర్వా హకులు మోపూరి భాస్కర్ నాయుడును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు విశ్వ మోహన్ రెడ్డి, దువ్వూరు తేజా రెడ్డి, పంటపాల్యెం సర్పంచులు ఆలపాకం శీనయ్య, ప్రతాప్, అగ్ని, సీపా రెడ్డి జానకిరామ రెడ్డి, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సాగునీటి నిర్వహణకు అనుగుణంగా లస్కర్ల నియామకం చేపట్టాలి



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 10, ప్రభాతవార్త :** జిల్లాలో పంట కాలువలు, సాగునీటి కాలువలకు గండ్లు పూడ్చి, శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని, తద్వారా నీటి వృధాను అరికట్టాలని భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నెల్లూరు రామలిం గాపురం సెంటర్లో ఉన్న జలవనరుల శాఖ ఏవో కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కాలువల్లో గండ్లు పూడ్చకుండా, గుర్రపు డెక్క తొలగించకుండా నీరు విడుదల చేయడం సబబు కాదని అన్నారు. దీర్ఘకాలం పాటు ఇసుక బస్తాలను అడ్డుపెట్టి నీటి నిర్వహణ చేపట్టడం సరికాదన్నారు. నెల్లూరు జిల్లాలో నీటి నిర్వహణకు కనీసం 350 మంది లస్కర్ల నియామకం చేపట్టాలని కోరారు. ఇలాంటి సమస్యలను పక్కన పెట్టి కాలువలకు నీరు విడుదల చేస్తే, 2 టీఎంసీల నీరు వృధాగా పోతుందన్నారు. దాదాపు 20 కోట్ల రూపాయల విలువ చేసే నీటి నష్టం జరుగుతుందని వివరించారు. చివరి ఆయకట్టు వరకు రైతాంగానికి నీరు అందడం లేదన్నారు. వెంటనే లస్కర్ల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, బుధవరపు బాలాజీ, టి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి



**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** కావలి మున్సిపాలిటీలో డైలీ వేజ్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడారు కావలి మున్సిపాలిటీలో 2016 నుండి డైలీ వేజ్ పారి శుధ్య కార్మికులుగా 2025 వరకు కొనసాగుతున్న కార్మికుల నెలవారి వేతనం 10 వేల రూపాయలుగా కొనసాగిస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ కార్మికులకు నెల్లూరు జిల్లా మినిమం వేజ్ కమిటీ జిల్లా కలెక్టర్ 2025, 2026 ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ వర్కర్స్ కమిటీ పారిశుద్ధ్య కార్మికుల వేతనం రూ 597 నిర్ణయించారు కమిటీ ఏదైతే నిర్ణయించిందో ఆ మేరకు డైలీ వేజ్ వర్కర్స్ వేతనం అమలు చేయాలని తెలియజేశారు. డైలీ వేజ్ వర్కర్స్ జీతాలు ప్రతినెల సక్రమంగా అందడం లేదని పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి ఎండ్లూరి ఆదినారాయణ, తన్నీరు వెంకటేష్ ,సిపిఐ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు,దమ్ము దుర్గా బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బట్టలు పంపిణీ చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు



**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ కుమార్తె,అల్లుడు ఎన్నారైలు అయిన స్నేహలత, గణేష్ సూచనల మేరకు వారి కుమార్తె దివిత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా కావలి మండలం, మార్కం దేయపురం పాఠశాలలో సోమవారం విద్యార్థిని ,విద్యార్థులకు గ్రామస్తులకు బట్టలు,పండ్లు, తినుబండారాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సత్యనారాయణ మాట్లాడారు నిరుపేదల నివసిస్తున్న ఈ గ్రామంలో తమ మనుమరాలు పుట్టినరోజున కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఉన్న స్థితి నుండి మహోన్నత స్థితికి ఎదిగే విధంగా కుటుంబాలను తీర్చిదిద్దే వజ్రాయుధం విద్య అని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ పిల్లలను భాద్యతగా చదివించాలని ఉద్బోటించారు.పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.తమ సొంత నిధులతో పాఠశాలలో జెండాపోల్ నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చెన్న క్రిష్ణయ్య మాట్లాడారు సత్యనారాయణ,పద్మావతి దంపతుల దాతృత్వాన్ని కొనియాడారు.ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థుల కోసం ఉచితంగా అన్ని వస్తువులు అందిస్తోందని పిల్లలందరినీ బడికి రెగ్యులర్ గా పంపించి పథకాలను సద్వినియోగం చేసుకొని ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రామకృష్ణారెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ కె.స్వాతి, కుకింగ్ ఏజెన్సీ ఎ.చిన్నమ్మ,ఆయా అలహరి జయమ్మ విద్యార్థిని, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి కార్యదర్శులకు శిక్షణా తరగతులు



**కోవూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రంలో ఉమ్మడి జిల్లాలోని 46 మండలాలకు సంబంధించిన మండలానికి ఒక పంచాయతీ కార్యదర్శికి మంగళవారం శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ చెత్త నుంచి సంపద కేంద్రంలో చెత్తను ఏ విధంగా సేకరించాలి.. దానిని ఏ విధంగా వేరు చేయాలి.. చెత్త నుంచి బలవర్ధకమైన ఎరువును ఏ విధంగా తయారు చేయాలి అనే అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు పర్యవేక్షకులుగా ఉంటారన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** కోవూరులోని పీటర్‌సన్ కాలువకు సంబంధించి రూ. 50లక్షల వ్యయంతో చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తు తం చేపట్టే ఈ నిర్మాణ పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా క్యూరింగ్ చేసే విషయంలో అలసత్వం లేకుండా చేయాలని పనులు పొందిన కాంట్రాక్టర్‌కు సూచనలిచ్చారు.

## వరి నాటిన ప్రతి రైతుకు యూరియా అందించాలి

**- సిపిఐ రైతు సంఘం నాయకులు కలెక్టరేట్ వద్ద డిమాండ్**



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 10, ప్రభాతవార్త :** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఐ రైతు సంఘం నాయకులు రైతు సమస్యల పైన కలెక్టర్ శుక్ల ను కలిసి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు దామా అంకయ్య మాట్లాడుతూ జిల్లాలోని కౌలు రైతులు చెరువు సాగుదారులు దాదాపు లక్ష ఎకరాలు వరి సాగిస్తున్నారు మొదట కారు ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమైనాయి. 15వ తేదీ నుండి సోమశిల నీటిని కూడా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయ సెట్ల క్రింద సార్లు పోసి ఉన్నారు. అదే విధంగా సుమారు 70 లక్షల వరి నాటుతున్నారు. ఎకరాకు మూడు బస్తాలు యూరియా అందించాల్సి ఉంది అదేవిధంగా వరి నాటిన ప్రతి రైతుకు భేషరతుగా యూరియాని సబ్సిడీ కింద రైతులకు అందించాలి రాజకీయాలకు అతీతంగా రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షానవాజ్, గంగపట్నం రమణయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామల మధు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ముక్తియార్, సుబ్బరాయుడు, రైతులు వెంకటసుబ్బయ్య, నరసయ్య, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో రియల్ ఎస్టేట్ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలి

**- దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు**



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 10, ప్రభాతవార్త :** కావలిలో రియల్ ఎస్టేట్ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి పేర్కొన్నారు. గ్రీవెన్స్ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ కావలిలో చుట్టు పక్కల ఉన్న గ్రామాలలో భూ కబ్జాలు ఎక్కువ అయిపోయామని గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు దొంక భూములు గుంటలు, చిన్న చిన్న చెరువులు సిజెఎఫ్ఎస్ ల్యాండ్, పట్టా భూములు కలిపి మున్సిపాల్టీ లెక్కల అధికారుల ప్రకారం 125 ఎకరాలు ఆక్రమించారని ఆముదాల దిన్నెలో దళితుల, గిరిజనులు వుండే ప్రాంతంలో 8 ఎకరాలు దొండ భూములు 3 ఎకరాలు శ్మశాన భూములు ఆక్రమించారని తెలిపారు. వారికి శ్మశాన స్థలాలు కూడా లేవన్నారు. చెరువులో శవాలను పూడ్చుకోవాలని అధికారులు చెబుతున్నారని ప్రస్తుత ప్రభుత్వం భూకబ్జాదారులకు అనుకూలంగా ఉందని పేదల భూములు తీసుకొన్న వారిపై చర్యలు తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులపై సమగ్ర విచారణ జరిపించి భూములు స్వాధీనం చేసుకొని శ్మశానానికి ఇవ్వాలని భూకబ్జాదారులకు అనుకూలంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురైన 125 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలన్నారు. గిరిజనుల తరుపున బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ అరగల రాములు దళితుల తరుపున జెడ్డా వాసు, శ్యామలమ్మ, తివాతి, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

## జ్వాలాముఖి ఆలయంలో గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తోటపల్లి గూడూరు నవంబర్ 10 ప్రభాతవార్త:** మండలంలోని వరిగొండ శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో సోమవారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నోవా బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకుడు చిల్లకూరు సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పల శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ.కాకాణి గోవర్ధన రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.అయన సంపూర్ణ ఆరోగ్యంతో ముమ్ముందు మరింత ఉన్నత పదవులు పొందాలని జ్వాలాముఖి మాతను ప్రార్థించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత,

వైకాపా నాయకులు ఇసనాక రమేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ టంగుటూరు పద్మనాభ రెడ్డి, కోసూరు రవీంద్రయ్య, చిల్లకూరు ప్రవీణ్ రెడ్డి, మన్యం చిరంజీవి గౌడ్, మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, చింత మధుసూదన్ రెడ్డి, జడ్పిటిసి శేషమ్మ, స్థానిక వైకాపా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌కు ఎయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ మెషిన్ విరాళం



**నెల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కు, గ్రూపుల వారీగా రక్త నిల్వలను భద్రపరిచే నిమిత్తం, సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు, రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి సమక్షంలో అత్యంత అధునాతనమైన రిఫ్రిజిరేటర్ సెంట్రిఫ్యూజ్ మెషిన్‌ను సోమవారం విరాళంగా అందజేశారు. సంస్థ చైర్మన్ తారక్ మహమ్మద్ ఆయన సతీమణి నదియా ఆల్ బటాషి, డైరక్టర్ సొరస్ ఎరచ్ కూపర్ వారి సతీమణి షేర్ల కూపర్, సీఈఓ జే.మహాపాత్ర ఆయన సతీమణి పుష్ప మహాపాత్ర తదితరులు ఈ మెసిన్‌ను అందజేశారు. రెడ్ క్రాస్ లోని వివిధ విభాగాలను సందర్శించి సంస్థ సేవలను కొనియాడారు. రాబోయే రోజుల్లో మరింత చేయూతనందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జనార్ధన్, కోశాధికారి సురేష్ కుమార్ జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు భయ్యా ప్రసాద్, దాసరి రాజేంద్రప్రసాద్, కలికి శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్‌కు గుర్తింపు సర్టిఫికెట్లు

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 10, ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ట్రాన్స్ జెండర్లకు సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ల సర్టిఫికెట్లు సుమారు 30 మందికి కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా వాళ్లకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయడం జరిగిందని, తద్వారా వాళ్లకి ప్రభుత్వ పథకాలు అందించడంలో ఈ సర్టిఫికెట్లు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్ విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అత్తర్ మహమ్మద్ అయూబ్ ట్రాన్స్, జెండర్లు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల మేళా



**వింజమూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** వింజమూరు సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న చిరుధాన్యాల మేళా కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాలు నుండి సుమారు 200 మంది రైతులను ఆహ్వానిస్తున్నట్లు వింజమూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శేషగిరిరావు తెలియజేశారు. రేపు వింజమూరు గోనుగుంట కళ్యాణ మండపంలో జరగబోవు ఈ చిరుధాన్యాలు మేళాకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొంటారని తెలియజేశారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## ప్రకృతి ఉత్పత్తు ఆకుకూరల ప్రదర్శన

**కొడవలూరు,నవంబర్10 ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన కార్య క్రమం తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలు తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని కొనుగోలుదారులకు తెలియజేశారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ పకృతి వ్యవసాయ ఆకుకూరలు తినడం వలన షుగర్, బీపీ అదుపులో ఉండడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుండాలమ్మ పాలెం సొసైటీ డైరెక్టర్ పంది శ్రీనివాసులు, ఐ.సి.ఆర్.పి లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం



**కోవూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోవూరు సీఐ కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన చోదకులను మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా వాహనంలో ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి జాతీయ రహదారిలో వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై గోవర్ధనగిరి, ఏఎస్సై శ్రీనివాసులు, పోలీసులు ఉన్నారు.

## నవ్యాంధ్ర వికలాంగు హక్కుల సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 10, ప్రభాతవార్త :** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ శుక్లకు జిల్లాలోని వికలాంగులు పదుల సంఖ్యలో వచ్చి తిక్కన ప్రాంగణం బయట సుమారు గంట సేపు నుండి తమ వాహనాలు పెట్టు కొని నిరసన తెలపడంతో జిల్లా కలెక్టర్ స్వయంగా బయటకు వచ్చి తమ వినతి పత్రాన్ని స్వీకరించారు. వివరాలకు వెళితే వికలాంగుల కార్యాలయ అధికారి నెల్లూరు జిల్లాలో ఉండే వికలాంగులకు అన్ని విధలుగా సహాయ సహకరలు తమకు అదిస్తున్నరని కాని కొంత మంది జిల్లాకు సంబంధం లేని వ్యక్తి ప్రకాశం జిల్లా నుండి వచ్చి తమ జిల్లా వికలాంగుల అధికరిని గవర్నమెంటు ఇవ్వని పథకాల గురించి అడుగుతూ నవ్యాంధ్ర వికలాంగు హక్కుల సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అని చెప్పుకొని తిరుగుతూ ప్రతి జిల్లాలోని అధికారులను డబ్బాలు డిమెండ్ చేస్తూ ఇవ్వని పక్షంలో ఆ శాఖ అధికారులపై అర్జిలు, మినిష్టర్లకు అర్జిలు, కలక్టర్‌కు తప్పుడు సమాచారంలు అదిస్తే మిడియ ప్రతినిధులకు అబద్ధ వార్తలు ఇస్తూ కాలేషా అనే వ్యక్తి నెల్లూరు జిల్లా ఆఫీస్ లను, ఆఫీసులో పనిచేస్తున్న ఉద్యోగస్తులను ఇబ్బంది పెడుతున్నాడని కలెక్టర్కు తెలియజేశారు సదరు కాలేషా అనే వ్యక్తిపై ట్రై సైకిల్లు కూడా అమ్మి జైలుకు వెళ్లిన సందర్భాలు గతంలో ఉన్నాయని వికలాంగులను అనరాని మాటలు అంటూనరని నెల్లూరు జిల్లా కానీ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షులకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ తరపున కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే ఆ శాఖ అధికారి పిలిపించి విచారించగా వాస్తవం అని తెలుసుకున్న కలెక్టర్ అక్కడే ఉన్న పోలీస్ శాఖ వారిని పిలిచి కాలేషా పై కఠిన చర్యలు తీసుకోవాలని, సదరు వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తెలపాలని కలెక్టర్ సిఐకు ఆదేశాలు ఇచ్చారు.

**- విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అత్తర్ మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ**

తమ కార్యాలయం పై వచ్చిన అభియోగాలు వాస్తవమే అని తనపై తన కార్యాలయం పై అవాస్తవాలు చిత్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నాడని నేడు జిల్లాలోని అందరు వికలాంగులు వచ్చి కలెక్టర్‌కు తెలియ జేయడంతో కలెక్టర్ వెంటనే స్పందించి సదరు వ్యక్తి కాలేషా పై వేదయపాలెం పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఎఫ్ఐఆర్ చేయమని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని ఆ శాఖ అధికారి ఆయుబ్ తెలిపారు.

## విద్యార్థిని ఘనంగా సత్కరించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి యూత్ అసోసియేషన్



**పొదలకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** స్థానిక డిఎన్ఆర్ జడ్పీ బాయ్స్ హైస్కూల్లో క్రీడా ప్రోత్సాహక కార్యక్రమం ముగింపు రోజు మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారోత్సవాలలో భాగంగా డిఎన్ఆర్ జడ్పీ బాయ్స్ స్కూల్లో పదవ తరగతి చదువు తున్న పొదలకూరు పట్టణంలో, 1వ ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో నివసిస్తున్న పంతంగి భవాని శంకర్ రాష్ట్రస్థాయి డిస్కస్ పోటీలకు ఎంపికైన నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి యూత్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. ఇటీవల నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పర్యవేక్షణలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 సీనియర్ డిస్కస్ త్రోలో ఎంపిక పోటీల్లో భవాని శంకర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపికైన విద్యార్థికి శాలువాతో సన్మానించి డిస్కస్‌తో పాటు 2000 రూపాయిలు నగదు ప్రోత్సాహక బహుమతిని కాకాణి గోవర్ధన్ రెడ్డి అసోసియేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్కే అంజాద్, ఇన్చార్జి హెచ్ఎం బి నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్లు జి సునీత, వి.శివకుమార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గంగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కె భాస్కర్ రెడ్డి, షేక్ జమీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల సత్వర పరిష్కారానికి కృషి: తహసిల్దార్



**కందుకూరు నవంబరు8,ప్రభాతవార్త :** భూ సమస్యల సత్వర పరిష్కారానికి సంబందిత యాజమాన్యహక్కు వివరాలను పొందుపరచాలని కందుకూరు తహసిల్దార్ లావణ్య అర్జీదారులకు సూచించారు. తద్వారా పనులు వేగవంతంగా పూర్తి వుతాయన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అధ్యక్షతన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు.పలువురు రైతులు తమ భూములకు సంబందించి సర్వేచేయడం,పట్టాదార్ పాస్ బుక్ మంజూరు,ఆన్‌లైన్ నమోదుపై అభ్యంతరాలు తదితర భూసమస్యలపై వినతిపత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూములకు సంబందించి రైతులు తమకు గల యాజమాన్య హక్కు పత్రాలను పొందుపరిస్తే పనులు సులభతరంగానూ వేగవంతంగానూ పూర్తవు తాయని ఆమె వివరించారు. ఇందుకు సహకరించాలని తహసిల్దార్ అర్జీదారులకు సూచించారు.అదేవిధంగా సమస్యలు పరిష్కారానికి రెవిన్యూ సిబ్బంది చిత్తశుద్ధితో కృషిచేయాలని ఆమె కోరారు. అర్జీదారులను కార్యాలయం చుట్టూ పదేపదే త్రిప్పుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావుతోపాటు పలువురు ఉన్నారు.

## జవహర్ భారతి కళాశాల క్రీడాకారులకు అభినందనలు



**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** విక్రమ సింహపురి యూనివర్సిటీ మహిళల క్రీడా పోటీలు కావలి, వి.ఎస్.యు కళాశాల నందు ఇటీవల హోరాహోరీగా జరిగాయి. ఈ క్రీడా పోటీలలో కావలి జవహర్ భారతి కళాశాల విద్యార్థులు అనేక విజయాలు సాధించిన సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలోమహిళ క్రీడా కారులను విశ్వదయ రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాయుడు,స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్. మాల్యాద్రి తదితరులు పాల్గొని అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి మాట్లాడారు యూనివర్సిటీ స్థాయిలో జరిగిన మహిళా క్రీడ పోటీలలో వాలీబాల్ విన్నర్స్,బాల్ బ్యాడ్మింటన్ విన్నర్స్,హ్యాండ్ బాల్ విన్నర్స్,బాస్కెట్బాల్ విన్నర్స్ ,టేబుల్ టెన్నిస్ సింగిల్స్ విన్నర్స్ డబుల్స్ విన్నర్స్ మరియు,కబడ్డీ రన్నర్స్ ,కోకో రన్నర్స్ ,షటిల్ బ్యాడ్మింటన్ రన్నర్స్,టెన్నిస్ సింగిల్స్ అండ్ డబుల్సులలో రన్నర్స్‌సాధించడమే కాక అత్యధికంగా 85 పాయింట్లతో వి.ఎస్.యు ఓవరాల్ గేమ్స్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగిందని తెలియజేశారు.

## పోరంబోకు స్థలంలో పెట్టిన అంగడిని తొలగించాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలువాయిలోని నెల్లూరు, సోమశిల ప్రధాన రహదారి ప్రక్కన హెచ్పి పెట్రోల్ బంక్ ఎదురుగా కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకొని అంగడి నిర్మించారంటూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలువాయికి చెందిన మెంటా లోకేష్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఫిర్యాదు చేశారు. 797 1ఎ సర్వే నెంబర్లో 84 సెంట్లు పొలము తనకు కలదని పొలం ప్రక్కనే ప్రవహిస్తున్న కాలువ పొంగినప్పుడు తన పొలం దెబ్బతినే అవకాశం ఉన్నందున అక్రమంగా ఏర్పాటు చేసిన అంగడిని తొలగించాలంటూ లోకేష్ పేర్కొన్నారు. గతంలో ఇటువంటి ప్రక్రియ జరిగిన సందర్భంలో తాసిల్దార్‌కి ఫిర్యాదు చేయడం వల్ల సదరు వ్యక్తి ఎటువంటి కట్టడాలు చేయబోమని అన్నారని తెలిపారు. ప్రస్తుతం అదే వ్యక్తి అక్రమంగా నిర్మాణం చేయడంతో పాటు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసుకొని విద్యుత్ కలెక్షన్ కోసం ఎదురుచూస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**వెంకటాచలం,నవంబర్ 10,ప్రభాతవార్త:** సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సౌజన్యంతో మండలంలోనే అన్ని గిరిజనుల కాలనీల్లో గిరిజనులకు దుప్పట్లు అందజేయడం జరిగిందని చౌటపాలెం పిఏసిఎస్ ఛైర్మన్ రావూరు రాధాకృష్ణ నాయుడు తెలిపారు .సోమవారం పుంజులూరు పాడు గ్రామంలో గిరిజనులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం కుచ్చలపాడు,నిదిగుంటపాలెం గ్రామంలో రైతులకు రాధాకృష్ణ నాయుడు యూరి యాను పంపిణీ చేసి యూరియా కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కొణిదిన వెంకటకృష్ణ నాయుడు, మల్లి ఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికివందనం డబ్బులు ఇప్పించండి



**బిట్రగుంట నవంబర్ 10 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన బి.మధుకర్, బి. రవికుమార్, బి.నరేంద్ర, బి. శ్రీనివాసులు లు తమ పిల్లలకు తల్లికి వందనం పథకం క్రింద ఆర్థిక సహాయం అందలేదని సోమవారం ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం కు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. తమ పిల్లలకు ఆర్థికసహాయం కొరకు సచివాలయం లో ఆపీలు చేయడం జరిగిందన్నారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## తిరుమల లడ్డూ కల్తీ కుట్రదారుల పాపం పండుతోంది

- వాస్తవాలను జీర్ణించుకోలేకే సొంత పత్రికలో అడ్డగోలు రాతలు
- కోట్లాది మంది భక్తుల సెంటిమెంటును దెబ్బతీసిన పాపాత్ములు ఫలితం అనుభవించకతప్పదు
- నెల్లూరులో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త –వైద్యం** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడి ప్రసాదం పవిత్రతను భ్రష్టుపట్టించిన వారి పాపాలు పండుతున్నాయి. వాస్తవాలను జీర్ణించుకోలేక సొంత పత్రికలో అడ్డగోలుగా వార్తలు వండి వారుస్తున్నారు. వైసీపీ హయాంలో లీటరుకు రూ.20 కమీషన్ తీసుకుని కల్తీ నెయ్యిని సరఫరా చేయించిన విషయం వాస్తవం కాదా. ఒక్క లీటరు పాలు కొనుగోలు చేయని బోలేబాబా డెయిరి నుంచి నెయ్యి కొనుగోలు చేయడం అవినీతిలో భాగమే. జగన్‌రెడ్డికి హిందూ దేవుళ్లంటే నమ్మకం లేదు. వైవీ సుబ్బారెడ్డిది అదే పరిస్థితి అని వింటుంటాం. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిపోయింది. సీబీఐ విచారణతో నిర్ఘాంతపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. వాస్తవాలను జీర్ణించుకోలేక సొంత పత్రికలో రివర్స్ రాతలకు పని పెట్టారు. సొంత పత్రికలో మీకు అనుకూలంగా ఇష్టానుసారం వార్తలు రాసుకున్నంత మాత్రాన పాపాలు చెరిగిపోవని గుర్తుంచుకోవాలి. బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలను సిట్ కోరితే వైవీ స్బుబారెడ్డి కోర్టుకు ఎందుకెళ్లారు. కుట్రలు చేయకపోతే అంత భయమెందుకో.. తిరుమల లడ్డూ అంటే కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌ను దెబ్బతీసిన వారు ఫలితం అనుభవించక తప్పని పరిస్థితి వస్తుంది. ఏఆర్ డెయిరీకి అర్హత లేకపోయినా నెయ్యి సరఫరా ఆర్డర్లు ఇవ్వడం కుంభకోణంలో భాగమే. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రోజా, చెవిరెడ్డి తదితరులందరూ ధర్మారెడ్డి సహకారంతో వేల దర్శన టికెట్లు అడ్డగోలుగా పొంది సంతలా మార్చేశారు. ప్రస్తుతం బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో అంతా నిజాయితీతో జరుగుతోంది. కోటాకు మించి ఒక్క లెటరును అనుమతించే పరిస్థితి లేదు. వెంకటేశ్వరస్వామికి అంకితమై బీఆర్ నాయుడు సేవలు అందిస్తున్నారు. టీటీడీని అంకితభావంతో పని చేసేలా తీర్చిదిద్దారు. రాష్ట్రానికి, ప్రజలకు సేవ చేయడం కోసం అప్పట్లో అలిపిరి ఘటనలో చంద్రబాబునాయుడిని వెంకటేశ్వరస్వామి బతికించారు. ఏడుకొండల వెంకన్న మహత్యానికి అదే నిదర్శనం.

## రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన బాలకోటమ్మ



**కోవూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లాలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడోత్సవాల్లో కోవూరు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ బాలకోటమ్మ ఒక కిలోమీటర్ నడక పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పూర్వపు జిల్లా కలెక్టర్ ప్రస్తుత అనంతపురం కలెక్టర్ అయిన ఓ. ఆనంద్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ బాలకోటమ్మ రాష్ట్రస్థాయిలో పతకాన్ని సాధించడం పట్ల సహచర ఉద్యోగులతో పాటు డీలర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు.

## షిరిడీ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు



**కోవూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో కార్తీక సోమవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ఛైర్మన్ సుజాతమ్మలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## వైభవంగా కార్తీక సోమవారం పూజలు



**కోవూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాస సోమవారం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సహకారంతో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్‌పిని కలిసిన మాదాసు



**నెల్లూరు క్రైం, నవంబర్ 10, ప్రభాతవార్త:** మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాధరం సోమ వారం నెల్లూరులో జిల్లా ఎస్‌పి అజితా వెజండ్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా పోలీస్ అధికారిణి అజితా వెజండ్లను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కలువాయి మండలంలోని పలు సమస్యలపై జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి మాదాసు తీసుకెళ్లారు.

## ఘణంగా కాకాణి జన్మదిన వేడుకలు



**వెంకటాచలం నవంబర్ 10 ప్రభాతవార్త:** ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు మందల వెంకట శేషయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘణంగా నిర్వహించారు. వెంకటాచలంలోని మానసిక వికలాంగుల కేంద్రంలోని చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. కేక్ కట్‌చేసి కాకాణి జన్మదిన వేడుకల నిర్వ హించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి అభివృద్ధి ప్రదాకా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మన్నెలు పొందారన్నారు. ఇలాంటి నాయకుడు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంశించారు. మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 10, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో సోమవారం పర్యటనలో భాగంగా మార్గమధ్యంలో వీధి కుళాయి నుంచి వృధాగా నీరు కారిపోవడాన్ని గమనించి స్వయంగా కుళాయిని కట్టివేసారు. స్థానిక ప్రజలకు నీటి ఆవశ్యకతపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటి వాడకం అయిపోయిన తర్వాత వీధి కుళాయిలను నిర్లక్ష్యంగా వదిలివేయకుండా తప్పనిసరిగా కట్టివేయాలని కమిషనర్ సూచించారు. డివిజన్ పరిధిలో తాగునీటి కుళాయిల రిపేర్లు నూతనంగా అవసరమైన వాటి స్థానంలో కొత్త ట్యాప్ లు ఏర్పాటు చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం ప్లానింగ్ కార్యదర్శిలకు 42 మందికి షోకాజ్ నోటీసు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 10, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై .ఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు 42 మంది సిబ్బందికి షోకాజు నోటీసులను సోమవారం జారీ చేశారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి వీరంతా హాజరుకాని కారణంగా సంజాయిషీ వివరణ 24 గంటల లోపల అందజేయాలని కమిషనర్ ఆదేశించారు.

## కార్తీక మాసంలో శివాలయాల్లో భక్తులు కోలాహలం



**కలిగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త:** కార్తీమాసం వచ్చిందంటే చాలు ప్రజల్లో ఎక్కడలేని భక్తిబావం కనిఎస్తుంది. మిగిలిన దినాల్లో ఎలా ఉన్నా కార్తీక మాసం లోమాత్రం ప్రజలు అధికంగా భక్తిబావన కనపరు స్తుంటారు. ముఖ్యంగా మహిళలు కార్తీక మాసంలో దీపాలు వెలిగించి తమ భక్తి బావనను చాటకనేచాటు తుంటారు. ప్రతిఇంటిలో నూ మహిళలు, యువతులు, బాలికలు ప్రాత:కాలంలో లేచి ఇంటిలో సుబ్రం చేసి ల్లని చన్నీటితో స్నానాలు ఆచరించి నిండు మనసుస్సుతో దగ్గరలోని శివలయం కానీ మరేగుడిలోనైనా సరే మహిళలు పెద్దఎత్తున కార్తీక దీపాలు వెలిగించి దీపారాదన చేస్తారు. ముఖ్యంగా కార్తీక మాసం ఈశ్వరునికి పెట్టిందిపేరు. దగ్గరలో శివాలయం ఉంటే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాదనలు, పాలాభిషే కాలు, అభిషేకాలు, ఆలయ పూజారులకు వాయినాలు తదిరవాటిల్లో పాల్గొంటారు. కార్తీక మాసాన వనభోజనాలు, జమ్మిచెట్టుకు పూజలు, గోమాతకు పూజలుఇలా రకరకాల పూజలతో భక్తులు, ముఖ్యంగా మహిళలు భక్తిపారవశ్యంతో కార్తీమాసంలో పాల్గొంటుంటారు. అలాంటి సందర్భంగానే కలిగిరి శివాలయంలో కార్తీకమాసం 3వ సోమవారం బక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి బారులు తీరగా మహిళలు అధిక సంఖ్యలో కార్తీక దీపాలు వెలిగించడంతో కలిగిరి మండలంలోని శివాలయాలు కార్తీక దీపాలతో కళక ళలాడుతున్నాయి.

## మొదటి స్థానం సాధించిన శ్రీ చైతన్య విద్యార్థిని



**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో కావలి, వి.యస్.యు కళాశాలలో ఇటీవల నిర్వహించిన అంతర కళాశాలల మహిళల చెస్ పోటీలలో, కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఉప్పాల రమ్య అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించి కళాశాలకు గౌరవం తెచ్చింది. ఈ సందర్భంగా కళాశాల లో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు రమ్య సాధించిన ఈ విజయం విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని, పోటీతత్వాన్ని పెంపొందించేలా ఉందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ మాట్లాడారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనడం వలన శారీరక, మానసిక దృఢత్వం తోపాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి అన్నారు. ఈ తరహా విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అవుతా యన్నారు. రమ్య భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.వి.ఆర్, డాక్టర్ రవికాంత్ ,ఫిజికల్ డైరెక్టర్ కె. తిరుపాలు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు రమ్యను అభినందించారు.

## రైతుల సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి



**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** కావలి డివిజన్ పరిధిలో రైతాంగానికి యూరియా, విత్తనాలు, పశువులకు సంబంధించిన దాణా వంటి వాటి సరఫరాపై అధికారులు దృష్టి పెట్టి తక్షణమే స్పందించి రైతాంగానికి చేయూతనివ్వాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కంచర్ల మురళీ కృష్ణ నాయుడు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ అధ్యక్షుడు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన సోమవారం కావలి ఆర్డిఓ వంశీకృష్ణకు పలు సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల మురళీకృష్ణ నాయుడు మాట్లాడారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న జాతీయ రహదారులపై గుంతలు ఏర్పడ్డాయని వాటిని వెంటనే పూడ్చాలని కోరారు. కావలి నుండి ముసునూరు వరకు ఉన్న రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. కావలి ట్రంక్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. అనంతరం జిల్లా టెలికం అడ్వైజరి కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు బిజెపి కార్యాలయంలో నిర్వహించే జనతా వారధి కార్యక్రమంలో వచ్చిన వినుతులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగిందని తెలియజేశారు. జగనన్న కాలనీలో అభివృద్ధి పేరుతో జరిగిన అవినీతి గురించి తక్షణమే స్పందించాలని కోరారు. అక్కడి ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాసిరకంగా నిర్మించిన కాంట్రాక్టర్ ని విచారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, పసుపులేటి సుధాకర్, కార్యదర్శి మట్ట మల్లికార్జున, శ్రీనిక్ కుమార్ జైన్, బలగాని రవికుమార్ , యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి దేవాండ్ల రాకేష్, నల్లబోతుల గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడే వారికి పార్టీలో సముచిత స్థానం



**కావలి, నవంబర్10, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి సముచిత స్థానం ఉంటుందని కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియజేశా రు.వైఎస్సార్సీపీ పట్టణ కమిటీ సమావేశం సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన వారిని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అభినందించి మాట్లాడారు. నవంబర్ 12 జరగనున్న కోటి సంతకాల ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు నిరసన తెలియజేస్తూ ఆర్డీవో కి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు రూరల్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. నూతన కమిటీలో ఎంపికైన వారు ప్రతి ఒక్కరు 2029 ఎన్నికల్లో గెలిపే ద్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయలను వార్డుల్లో జరిగే ఇబ్బందులను అధికారుల దృష్టికి, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ, జిల్లాఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, జడ్పిటి సభ్యులు జంపాని రాఘవులు, మాజీ ఏం సి ఛైర్మన్ ప్రసాద్ ,వైసిపి నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, గణపతి రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన మండలి కృష్ణారావు



**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** కావలి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షులుగా కావలి పట్టణ మూడవ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మండలి కృష్ణారావును నూతనంగా నియమించడం జరిగింది ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి మండలి కృష్ణారావు కృతజ్ఞతలు తెలియజేసి పూల బొకే అందజేసి దుశ్యాల వాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండలి కృష్ణారావు మాట్లాడారు పట్టణ ఉపాధ్యక్షులుగా ఎంపికకు సహకరించిన పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి మరియు పార్టీ నాయకులు సహకారంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.

## ఘనంగా కాకాణి పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**మనుబోలు నవంబర్ 10 ప్రభాతవార్త** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా స్థానిక పద్మావతి కళ్యాణ మండపంలో సోమవారం నాడు మనుబోలు వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి ,హరిగోపాల్‌రెడ్డి మనుబోలు అద్యక్షులు ముంగర రవీంద్రరెడ్డిలు ఆద్వర్యంలో గర్భిణి స్త్రీలు, తలసేమియా బాధితుల కోసం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి వైసిపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో బ్లడ్ క్యాంపులో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం అంబేద్కర్ నగర్‌లోని పార్థుసేన ఆద్వర్యంలో భారీ కేకు కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, దాసరి బాస్కర్ గౌడ్, జడ్‌పిటిసి చిట్టుమూరు అనితమ్మ, ఎంపిపి వజ్రమ్మ, చిట్టుమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, గుండాల ఆదినారాయణ, తుపాకుల గిరి, గుంజి రమేష్, నాగమణి, శివరామకృష్ణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం : ఎస్పీ



**నెల్లూరు క్రైం, నవంబర్ 10, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 134 ఫిర్యాదులు స్వీకరించారు. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫిర్యాదు దారులను మాట్లాడించి, వారికి తక్షణమే ఉపశమనం కలిగించే విధంగా ఎస్పీ అజిత వేజండ్ల తగు చర్యలు తీసుకోవడం పట్ల బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 134 ఫిర్యాదులు అందాయి. వేదాయపాలెంకి చెందిన వ్యక్తిని నెల్లూరుకు చెందిన గోళ్ళ బెనర్జీ అనే వ్యక్తి రూ.పది లక్షల నగదు తీసుకొని బ్యాంకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, ఉద్యోగం ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా వేదిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన దివ్యాంగురాలని మనుబోలుకు చెందిన తాళ్లూరు రమణయ్య అనే వ్యక్తి తన బలహీనతను ఆసరాగా చేసుకుని నమ్మించి, తన ఇంటికి తీసుకెళ్లి, పలు విధాలుగా వేధించినట్లు తన నుండి రక్షణ కల్పించాలని కోరారు. బుచ్చికి చెందిన మహిళను తన భర్త అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తూ ఇంటింటి గెంటివేశారని విచారించిన న్యాయం చేయాలని అదే విధంగా నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళ పొదలకూరులో పెళ్లి చేసుకున్నట్లు, వివాహమైనప్పటినుండి భర్త, అత్తింటి వారు వేధిస్తున్నట్లు, తన బంగారం కూడా తీసుకొని బ్యాంకులో కుదరపెట్టినట్లు, ఇంటి నుండి వెళ్లిపోవాలని వేధిస్తున్నారని కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు. దర్గా మిట్ట పరిధికి చెందిన వ్యక్తి భార్య ఇంటి నుండి వెళ్లిపోయినట్లు, సదర విషయమై దర్గా మిట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు, తన భార్య ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు. ఖీప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీనిచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, డీఎస్పీలు వేణుగోపాల్, శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, సీఐలు భక్తవత్సల రెడ్డి, శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శబరగిరీశుని అంబలంపూజ



**కలిగిరి, నవంబర్10, ప్రభాతవార్త;** శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి అంబలంపడి పూజ కార్యక్రమం సోమవారం కలిగిరి మండలంలోని రావుల కొల్లులో గ్రామంలో జరిగింది. గ్రామంలోని అయ్యప్ప మాలలు వేసుకున్న స్వాములు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామసర్పంచి పూసాల వెంగపనాయుడు స్వాములకు బిక్ష ఏర్పాటు చేయగా గ్రామ పెద్దలు పూజా విదానం, తదితర ఏర్పాట్లుకు సహకరించారు. గ్రామస్తులు, గ్రామ పెద్దలసహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అయ్యప్పస్వాములు, శివస్వాములు, వెంకటేశ్వరస్వామి మాల వేసుకున్న స్వాములుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక మాసంలో స్వాములు మాలలు వేసుకొని అతి కొద్దిరోజుల్లో ఇరుముడితో శబరిమలకు బయలు దేరుతున్నతరుణంలో ఈ పడిపూజలు, అంబలంపూజలు, స్వాములకు బిక్షలు ప్రాదాన్యతను సంతరించుకున్నాయి.

## రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ బోర్డు డైరక్టర్‌గా వీరేంద్రనాయుడు



**ఇందుకూరుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని కొరుటూరు గ్రామానికి చెందిన రాష్ట్ర టీడీపీ కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ది బోర్డు డైరక్టర్‌గా సోమవారం నియమితులయ్యారు. తనను ఎంఎస్‌ఎంఈ రాష్ట్ర డైరక్టర్‌గా నియమించినందుకు కృషి చేసిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు ఐటి శాఖ మంత్రి లోకేష్‌బాబు, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యులు ప్రశాంతిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల మండలంలోని పలువురు టీడీపీ నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ గుండాల కృష్ణారెడ్డి, కోవూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు దొడ్ల మల్లిఖార్జున్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైకాపా ఆరోపణలకు టిడిపి ప్రతిఘటన - దక్కిలివారి పాలెం

### ఇంటి తొలగింపుపై స్పష్టీకరణ



**తోటపల్లి గూడూరు నవంబర్ 10 ప్రభాతవార్త:** మండలం తోటపల్లి పంచాయతీ దక్కిలివారి పాలెంలో ఇంటి తొలగింపు ఘటనపై వైకాపా నేతల విమర్శలను టిడిపి నేతలు తీవ్రంగా ఖండిం చారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా విజ్ఞప్తుల మేరకు వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ఇంటిని తొలగించిందని తెలిపారు. సంబంధిత కుటుంబానికి ఇప్పటికే జగనన్న లేఅవుట్‌లో భార్య పేరుతో పక్కా ఇల్లు కేటాయించబడిందని, దానికి పన్నులు కూడా చెల్లిస్తున్నారని వివరించారు. వైకాపా పాలనలో దళితులపై అనేక దాడులు జరిగాయని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ ఘటనలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం వైకాపా నేతలు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొనతం రఘు బాబు, ప్రధాన కార్యదర్శి మన్యం జితేంద్ర, వార్డు సభ్యులు ధారా వెంకటేశ్వర్లు, ఎం. రవి, కిష్టయ్య, వెంకటేశ్వర్లు బి., రాజేష్, శివయ్య, పి. చిన్నయ్య, షేక్ ఖాదర్ బాషా, పూనమల్లి రామారావు, ఎం. మల్లి, ఎం.బేటి పెద్ద వెంకటేశ్వర్లు, ఎం. హనుమయ్య, ఇంగిలాల ప్రసాద్ తదితర స్థానిక నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసిపి నూతన పట్టణ కమిటీని అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకార్యాలయం నందు సోమవారం వైసిపి కావలి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి పట్టణ ఎన్నికైన నూతన కమిటీని అబి. నందించడం జరిగింది. అంతరం నూ తనంగా ఎంపికైన కమిటీ సభ్యులను సభా ముఖంగా వైసిపి నాయకులకు, కార్యకర్తలకు పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడారు. నూతనంగా ఎంపికైన పట్టణ కమిటీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నవంబర్ 12 వ తేదీనన రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జరిగే ర్యాలీ లో కావలి నియోజక వర్గం, కావలి పట్టణంలో సామాన్య ప్రజలు ,విద్యార్థులతో జరగబోయే ర్యాలీ గురించి తెలియజేసి తగు సూచనలు చేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డికి పూల బొకేలను అందజేసి దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించి తమ అభిమా నాన్ని చాటుకున్నారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా ఎస్సీ సెల్‌అధ్యక్షులు పందిటి కామరాజు, వైసీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగమేశ్వరుని సన్నిధిలో కార్తీక దీపోత్సవం



**సంగం నవంబర్ 10 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగమేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక సోమవారం సందర్బంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం మహిలు శ్రీ సంగమేశ్వరుడ్ని, కామాక్షితాయిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.